విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 06 ఆగస్టు 2024 8 పేజీలు

బంగారు భూములకు...

బాసట ఎవరు..?

- అగ్రిగోల్డ్ భూములను కాపాడే బాధ్యత ఎవరిది...?
- రెవెన్యూ అధికారులదా... సిఐడి అధికారులదా...?
- అధికారులు నిర్లక్ష్యం.. భూ కబ్జాదారుడి రాజ్యం

విశాలాంధ్ర - దొరవారిసత్రం: ప్రభుత్వం సీజ్ చేసి స్వాధీనం చేసుకున్న అగ్రిగోల్డ్ భూములకు రక్షణ కరువైంది. లక్షాలాది మంది అగ్రిగోల్డ్ బాధితుల గోడు తీరకముందే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ అగ్రిగోల్డ్ సంస్థ భూములను భూ బకాసురుడు కన్నేసిన ఆక్రమణకు పాల్పడినా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహిరిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యంవల్ల అగ్రిగోల్డ్ భూములను భూ కబ్జాదారులు సొంతం చేసుకున్నారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని అక్కరపాక గ్రామం లో ఉన్న 111.66 ఎకరముల అగ్రిగోల్డ్ భూములను 2015 సీజ్ చేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంది. అప్పటి నుండి ఈ భూములలో ఎవరూ దిగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

2లో

రాహుకేతు పూజల పేరిట భక్తులకు

వ్యాపారులు టోకరా

రాహు కేతువు పేరుతో అర్ధరాత్రి పూజలు....

మూడు చోట్ల దీపాలకు 1500 రూపాయలు...

భక్తులను మోసగిస్తున్న వైనం -

చర్యలు తీసుకోకుంటే ఆలయానికి అప్రతిష్ట

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాహు కేతు పూజల ద్వారా శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంత ప్రసిద్ధి చెందిందో అంత అపవాదును కూడా మూట గట్టుకుంటూ ఉంది. అటు దేవస్థానం ఉద్యో గులు... ఇటు వ్యాపారులు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. దీంతో రాహు కేతు పూజలకు వచ్చిన భక్తులు తీవ్ర ఆవేదనతో తిరిగి వెళుతున్నారు.

2

రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ డిమాండ్

- వార్త 8లో

ప్రతి పల్లెను

అభివృద్ధి చేసుకుందాం

- వార్త 8లో

పెద్దిరెడ్డి కుటుంబం దోచుకున్న

అవినీతి సొమ్మును కక్కిస్తాం

- పెద్దిరెడ్డి కుటుంబం దోచేసిన భూములను బాధితులుకు ఇప్పిస్తాం
- ఐదేళ్లలో పుంగనూరును అభివృద్ధి చేసి టిడిపిని గెలిపించుకుంటాం
- పెన్షన్ తీసుకోవడానికి పెద్దిరెడ్డి సిద్ధంగా ఉండాలి
- శాంతియుతంగా పాలన చేస్తాం... అభివృద్ధి చేస్తాం

వార్త 2లో

MOTHER THERESA INSTITUTE OF COMPUTER APPLICATIONS (MCA)

PALAMANER : Chittoor Dist - 517 408. (ESTD: 2002)

MCA

ICET CODE : MTCA

Total Intake : 180

Management Seats

Admissions are in Progress

Contact:

+91 9985702446, 8331853177.

Reach Us For

Quality, Technical and Innovative Professional Education

Icet Web Options From : 06/08/2024 To 09/08/2024

Visit

https://icet-sche.aptonline.in/ICET/Views/index.aspx

బాసట ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి) అప్పట్లో ఈ భూములలో ఎవరూ దిగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గత కొంత కాలం నుండి భూ బకాసురుడు జేసిబిల సహాయంతో అగ్రిగోల్డ్ భూములలో ఉన్న చెట్లను తొలగించి అర్ధరాత్రి వేళల్లో ట్రాక్టర్లతో దుక్కిలు చేసి ఈ భూములను సొంతం చేసుకుంటున్నాడు. అగ్రిగోల్డ్ భూములను ఆక్రమణ చేస్తుంటే అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో పట్టించుకోవడంలేదని పలువురు అంటున్నారు.

కాపాడాల్సింది ఎవరు...? : ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఈ అగ్రిగోల్డ్ భూములను ఎవరు కాపాడాలి. ఈ భూములు ఆక్రమణ అవుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు అంటున్నారు. దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక రెవెన్యూ పరిధిలో సీజ్ చేసిన 111.66 ఎకరముల భూములను రెవెన్యూ అధికారులు సిఐడి అధికారులపై, సిఐడి అధికారులు రెవెన్యూ అధికారులపై ఒకరిపై ఒకరు చెప్పుకోవడంతో దీనికి తోడు దొరవారిసత్రం రెవెన్యూ అధికారులు చేతులు ఎత్తేయడంతో భూకబ్జాదారుడు చేసిందే రాజ్యం అయిపోయింది.

ఒక పొలానికి రెండుదఫాలు రిజిస్ట్రేషన్లు ...: తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని అక్కరపాక గ్రామంలో ఓ రియల్టర్ ఒరిజనల్ భూ హక్కుదారు నుండి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పత్రం తీసుకుని 2010, 2011లో అగ్రిగోల్డ్ సంస్థకు అమ్మేశాడు. ఇదే పొలాన్ని ఇదే రియల్టర్ మరళా రెండోసారి 2015, 2016లో అతని భార్యపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న ఈ భూములకు రెండోసారి ఎలా రిజిస్ట్రేషన్లు చేశారు. ఇదే కాకుండా ఈ పొలానికి సంబంధించి పట్టాదారు పాసుబుక్స్ రెవెన్యూ అధికారులు ఎలా జారీ చేశారో అంతు చిక్కడం లేదు. ఒకటికాదు రెండు కాదు ఇలా తవ్వుకుంటూ పోతే పదుల సంఖ్యలో అవినీతి కుంబకోణాలు బయట పడుతున్నాయి. అయినాసరే రెవెన్యూ అధికారులు మాకు సంబంధం లేదని చేతులెత్తేస్తున్నారు. భూమి అమ్మకుండానే నకిలీ పత్రాలు సృష్టించబడి మోసపోయిన రైతులు వారి భూములను దున్నడంతో వారికి రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. ఇదే పొలానికి సంబంధించిన ఆక్రమణ చేసిన ఈ భూ స్వామిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఈ స్వామికి అధికార పార్టీ నాయకులు అండదండలా.. లేదా భూస్వామి అధికారులకు ఏమైనా ముడుపులు అందజేశారా అని పలువురు బహిరంగానే విమర్శలు చేస్తున్నారు.

ఈ విషయంపై సిఐడి డీఎస్పీని విశాలాంధ్ర రిపోర్టర్ ఫోన్ ద్వారా వివరణ కోరగా.. ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూములు ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అగ్రిగోల్డ్ భూములు దున్నే వారికి ఇప్పటికే పలుమార్లు వారిని దున్నకూడదు అన్ని హెచ్చరించామన్నారు. రెండు రోజులలో చర్యలు తీసుకుంటామన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దారు గోపిరెడ్డిని వివరణ కోరగా..: అగ్రిగోల్డ్ భూములు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న విషయం వాస్తవం. కానీ మా వద్ద ఎలాంటి ఆర్డర్ కాపీ మా వద్ద లేదు. గతంలో కూడా సిఐడి అధికారులకు ఆర్డర్ కాపీ కావాలని తెలియజేశాము. ఇంతవరకు మాకు పంపలేదు. ఆ కాపీ లేనిదే మేము అక్రమార్కులను అడ్డుకోలేమని తెలిపారు.

వ్యాపారులు టోకరా

(మొదటి పేజీ తరువాయి) తాజాగా కొందరు వ్యాపారులు అర్ధ రాత్రి పూజలు ప్రారంభించారు. శివయ్య గోపురం సమీపంలోని షెడ్లలో నిద్రిస్తున్న భక్తులను అర్ధరాత్రి ఒంటిగంటకు లేపి నిద్ర ముఖంతో... స్నానం చేయకుండా దీపాలు వెలిగించే కార్యక్రమం చేపట్టారు. నకిలీ నేతి దీపం, కొబ్బరికాయ, కర్పూరం, ఆకులు అలుములు కలిపి మొత్తం 500 రూపాయలు తీసుకుంటున్నారు. మర్రి చెట్టు వద్ద... కాశీ విశ్వనాథ స్వామి గుడి వద్ద... వాయు మూల గణపతి వద్ద మూడు దీపాలు వెలిగించి ఒక్కో దీపానికి 500 రూపాయలు వసూలు చేస్తున్నారు. అర్ధరాత్రి 1:00 నుంచి తెల్లవారుజాము 5 వరకు ఈ కార్యక్రమం జరుగుతూ ఉంది. దేవస్థానం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తీవ్ర విమర్శలు ఉన్నాయి. తెల్లవారిన తర్వాత ఆలయంలో రాహుకేతు పూజ చేయించు కోవడానికి వచ్చిన భక్తులు తెల్లవారక ముందే మోసపోతున్నారు. తెచ్చిన డబ్బు ఖర్చు అయిపోవడంతో స్వామి అమ్మవార్లను దర్శించుకుని తిరిగి వెళ్ళిపోతున్నారు. ప్రధాన ఆలయం ఉదయం ఐదు గంటల తర్వాత తెరుచుకుంటుంది. అనుబంధ ఆలయాలైన కాశీ విశ్వనాథ స్వామి, వీరభద్ర స్వామి ఆలయాలు మాత్రం అర్ధరాత్రి 1:00 కే తెరుచుకుంటున్నాయి. కొందరు వ్యాపారులు ముఠాగా ఏర్పడి ఈ దందాని కొనసాగిస్తున్నారు. మూడు దీపాలు వెలిగించి 1500 రూపాయలు చెల్లించుకున్న తర్వాత తాము మోసపోయామని భక్తులు గ్రహిస్తున్నారు. దీనివల్ల ఆలయ హుండీ ఆదాయం తగ్గిపోవడమే కాకుండా పేరు ప్రఖ్యాతులున్న ఆలయానికి మరింత చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది అర్ధరాత్రి పూజల గురించి దేవస్థానంలో కొందరికి తెలిసినా పట్టించు కోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే ఆలయానికి మరింత అప్రతిష్ట వచ్చే ప్రమాదం ఉందని స్థానిక ప్రజల నుండి ముక్కంటి భక్తులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు దీనిని నియంత్రించి రాహు కేతు పూజలపై భక్తులకు నమ్మకం కలిగించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది మరి అధికారులు ఏ మేరకు చర్యలు చేపడతారు వేచి చూడాల్సి ఉంది.

అమెజాన్ అలెక్సా సర్వే

విశాలాంధ్ర – తిరుపతి : జూన్ 2024లో ఆరు నగరాల్లోని 750ం తల్లిదండ్రుల మధ్య అమెజాన్ అలెక్సాచే నియమించబడిన మరియు కాంతర్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనంలో ఇది స్పష్టంగా కనిపించింద సంస్థ ప్రతినిధులు ఒక ప్రక్కన ద్వారా తెలిపారు. సర్వేలో పాల్గొన్న తల్లిదండ్రులలో దాదాపు 54 శాతం మంది పిల్లల ప్రశ్నలకు తక్షణ సమాధానాలు లేవని తరచుగా భావిస్తున్నట్లు సర్వే వెల్లడించిందన్నారు. 52 శాతం మంది ప్రతివాదులు తక్షణమే శోధించి, వారికి సమాధానం తెలియకపోతే ఖచ్చితంగా సమాధానం ఇస్తారని ఇది సూచిస్తుందన్నారు. గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సర్వేలో పాల్గొన్న 44 శాతం తల్లిదండ్రులు అక్కడికక్కడే సమాధానాలను రూపొందించినట్లు అంగీకరించారన్నారు. సర్వేలో పాల్గొన్న 3 శాతం మంది తల్లిదండ్రులు మాత్రమే ప్రశ్నను విస్మరిస్తారు లేదా పిల్లవాడిని ప్రశ్నలు అడగకుండా ఆపడానికి టాపిక్ మార్చారన్నారు. 80 శాతం కంటే ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లల ప్రశ్నలకు సమాధానమివ్వడంలో సహాయపడే సమాచారాన్ని కనుగొనడానికి తరచుగా సాంకేతికతను ఉపయోగిస్తున్నారని సర్వే పేర్కొందన్నారు. పిల్లలు ఆసక్తిగా భావించినప్పుడు, తల్లిదండ్రులు సైన్స్ నుండి చరిత్ర మరియు అంతకు మించి అనేక రకాల అంశాలలో ఏవైనా ప్రశ్నలు అడగడం ద్వారా అలెక్సా సహాయం తీసుకోవచ్చు.

అవినీతి సొమ్మును కక్కిస్తాం

విశాలాంధ్ర – పుంగనూరు: పొంగనూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తో కలిసి విచ్చేయడం జరిగింది వారుకు టిడిపి పట్టణ మరియు మండల నాయకులు భారీ స్థాయిలో టపాసులు పేల్చి పూలు చెల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు పట్టణంలోని బాలాజీ థియేటర్ నుండి ఎంబిటీరోడ్డు మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీగా వచ్చి అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహమునకు చిత్తూరు మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా బహిరంగ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం జరిగిందని వచ్చిన నాటినుండి నేటి వరకు శాంతియుతంగా ప్రచార ఎన్నిక పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు మా ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలంలోనే వృద్ధులు వితంతువులు వికలాంగులకు 4000 పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధంగా ఎన్నికల సమయంలో మా పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఎండే కూటమి అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు అందుకనే అధికారంలోకి వచ్చిన తొలినాడే డీఎస్సీ ద్వారా పదహారువేల ఉద్యోగలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్ లు ప్రారంభం కావడం జరుగుతుందన్నారు అదేరోజు తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారి తల్లి ఖాతా లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు అదే రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటే అమలు చేసే బాధ్యత మా ప్రభుత్వానిది అన్నారు ఇకపోతే చిత్తూరు జిల్లాలో పెద్దాయన అని పిలవబడే పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం గత ఐదేళ్లలో చిత్తూరు ఉమ్మడి జిల్లాలో పేదల నుండి అనేక భూములను లాక్కొని లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం జరిగిందన్నారు అంతేగాక ఇసుక మద్యం మైన్స్ అక్రమ కాంట్రాక్టులు ప్రాజెక్టుల పేరుతో చేసి కోట్లాది రూపాయలు ప్రజా సొమ్మును దోచుకోవడం జరిగిందన్నారు పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు ఎంపీ మిథున్ రెడ్డి తంబాలపల్లి శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో నిరుపేదలపై దాడులు కేసులు పెట్టి తీవ్ర ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు అంతేగాక ఉమ్మడి జిల్లాలో టిడిపి నాయకులు కార్యకర్తలు పైన ఎన్నో అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులు పెట్టిన చరిత్ర వారి కుటుంబానిది అన్నారు ఈ ఐదేళ్లలో పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజా మనల్ని పొంది వచ్చే ఎన్నికల్లో చల్లా రామచంద్రారెడ్డిని గెలిపించడం జరుగుతుందన్నారు దీనితో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెన్షన్ తీసుకునే పరిస్థితి రావడం జరుగుతుందన్నారు ఎన్నికల రెండు నెలలు కావస్తున్న నియోజకవర్గానికి వచ్చే పరిస్థితి పెద్దిరెడ్డి కుటుంబానికి లేదన్నారు ప్రజలపై గత ఐదేళ్లలో వారు చేసిన దోపిడీ వలన ఎక్కడ చూసినా ప్రజలు నిరసన తెలుపుతూ వారిని అడ్డుకోవడం జరుగుతుందన్నారు ఇలాంటి పరిస్థితి రాష్ట్రంలో ఏ వైసీపీ నాయకులకి లేదన్నారు ప్రజల నుండి దోచుకున్న భూములను మరల బాధితులకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు ప్రజల నుండి దోచుకున్న సొమ్మును కక్కించి ప్రజల మధ్యన దోషులుగా నిలబెట్టడం జరుగుతుందన్నారు మా నాయకులు కార్యకర్తలు పై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా మా జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును పుంగనూరు నియోజకవర్గానికి రానివ్వకుండా ఆయన పైనే రాళ్లు వేసి అక్రమ కేసులు పెట్టి వందలాదిమంది కార్యకర్తలను జైలుకు పంపిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కుతుందన్నారు అదే పరిస్థితి రాబోయే రోజుల్లో పెద్ద రెడ్డి కుటుంబానికి రావడం జరుగు తుందని తెలియజేస్తున్నానన్నారు ఏదేమైనా మరల నియోజవర్గ అభివృద్ధి కొరకు నియోజవర్గం ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తో కలిసి ఈనెల 25న నారా లోకేష్ పర్యటన ఉండడంతో ఆయనకు ఘనసాగుతున్న పలికి నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలకడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి టిడిపి నియోజకవర్గం నాయకులు వెంకటరమణ రాజు రామనాథం నాయుడు శ్రీకాంత్ ఆర్బీటి బాబు సుబ్రమణ్యం రాజ దేశాది ప్రకాష్ సయ్యద్ సుహేల్ భాష పోలీస్ గిరి సివిరెడ్డి దినేష్ వెంకట ముని అప్పిరెడ్డి యాదవ్ ఎండి కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు

విశాలాంధ్ర – పుంగనూరు: ఈరోజు పుంగనూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా పుంగనూరు లో నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా బాబుతో కలిసి పర్యటించిన మంత్రి మండే రాంప్రసాద్ రెడ్డి ని కలిసిన లిపుంగనూరు ఎంఎస్పి అధ్యక్షులు మాతంగినాగభుషణం వనమల దిన్ని వెంకటరమణ మాజి మండల అధ్యక్షుడు కూర నారాయణ. ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ బి నరసింహులు మాదిగలి ఆగస్టు 1 తేది సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి త్వరలో జరుగు అసెంబ్లీ సమావేశంలో వర్గీకరణ బిల్లును పెట్టి మాదిగ మాదిగ ఉపకులలాకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఎమ్మార్పీఎస్ చేసిన సేవలను గుర్తు చేస్తూ మాన్యశ్రీ మం దకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తిని తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రిగారు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబు గారు త్వరలో జరుగు అసెంబ్లీ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి మాట్లాడి బిల్లు పెట్టి న్యాయం మాదిగ మాదిగ 59 ఉపకులలాకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో ముత్యాల వెంట్రమణ(చిట్టి)వరగాని ప్రభాకర్ అమర్నాథ్ ఆటో బాబు కపలమిట్టపల్లె నాగ రాజు రాజేంద్ర ముత్యాల సుబ్రహ్మణ్యం కుమ్మర కుంట మణి చిన్నోడు క్రిష్ణ ప్రకాశం కాలని రమణ సుధాకర్ రమణ మరసన పల్లె శ్రీనివాస్ మాతంగి వెంట్రమణ శివశంకర అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ యుత గౌరవనీయ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు IX అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లా, కూకట్ పల్లి

OS No 1166 of 2022

ఇరు పార్టీలు

శ్రీమతి పి. భాగ్యలక్ష్మి - వాది

మరియు

కె వి సుబ్బారావు మరియు ఇతరులు -ప్రతి వాది

నోటీసు

1. కె.వి. సుబ్బారావు, తండ్రి లేట్.కె.వెంకటేశ్వర్ రావు, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం, నివాసము ఫ్లాట్ నెం. 6-12-23D, కె బి లే అవుట్, తిరుపతి (అర్బన్), చిత్తూరు జిల్లా 517501.

4. పి. అంజన్న, తండ్రి పడమటి నాగప్ప వయస్సు సుమారు 57 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసము ప్లాట్ నెం. 15-2-147/64/1, ఆనంద్ నగర్, మలక్‌పేట్, హైదరాబాద్-500 036

మీకు ఈ నోటీసు యొక్క ప్రకటన ఏమనగా పైన పేర్కొన్న సివిల్ దావా OS No 1166 of 2022 గౌరవనీయ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు IX అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లా, కూకట్ పల్లి కోర్టులో దావా కొనసాగుతుంది. ది 11-06-2024 substitute పద్ధతులు ఆర్డర్ 5 రూల్ 20 CPC ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా నోటీసు/సమన్లు జారీ చేయుటకు I.A No 194 of 2024 in I.A. 292 of 2023, I.A. 293 of 2023 మరియు I.A. 296 of 2023 in OS No 1166 of 2022 ఉత్తర్వులు ఇచ్చింది. అందులో అందులో మీరు క్రమసంఖ్య 1 మరియు 4 ప్రతివాదులుగా చూపించబడ్డారు. అందుకోసం గౌరవనీయ న్యాయస్థానం ద్వారా మీకు అనేక పర్యాయాలు నోటీసులు / సమన్లు పంపడం జరిగింది. కానీ పైన తెలుపబడిన ప్రతి వాదులయిన మీరు నోటీసులు సమన్లు తీసుకోకుండా ఉండి, కోర్టుకు హాజరు కావడం లేదు. అందుకోసం గౌరవ కోర్టు వారు మీకు ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసు / సమన్లు జారీ చేయుమని ఉత్తర్వులు తయారు చేయడం జరిగింది.

కావున పైన ప్రతివాదులుగా పేర్కొనబడిన మీకు ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసు / సమన్లు జారీ చేస్తూ తెలియజేయునది ఏమనగా తేదీ 19-08-2024 రోజు నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు IX అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రంగారెడ్డి జిల్లా, కూకట్ పల్లి గారి ఎదుట హాజరు కావలని తెలియజేస్తున్నాము. మీరు కానీ, మీ తరుపున న్యాయవాది గాని పై పేర్కొన్న గౌరవ కోర్టు వారి ముందు హాజరయి మీ మీద వేయబడిన దావాకు తగువిధంగా సమాధానం తెలియపరచాగలరని కోరుతున్నాము. లేని యెడల మీయొక్క గైర్హాజరిలో పైన పేర్కొన్న సివిల్ దావా గౌరవనీయ కోర్టు వారు విచారణ ప్రకారం తగు ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేస్తున్నాము అందుకు మీరు పూర్తి బాధ్యులగుదురు కావున ఈ ప్రకటన నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

(ఇట్టి ప్రకటన నోటీసు గౌరవనీయ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు IX అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రంగారెడ్డి జిల్లా, కూకట్ పల్లి వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది)

VANKINA, ALLU & PARTNERS
(Advocates)
Flat No. 301, Plot No.450, K.K. Plaza,
100 Feet Road, Madhapur, Hi-Tech City,
Hyderabad - 500 081.
Cell: +91 78935 94444

ఘనంగా డాక్టర్ సురేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – చిత్తూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం మేజర్ గ్రామ పంచాయతీ లో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలు వేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు అనంతరం ప్రాథమిక బాలికోన్నత పాఠశాల లో మిఠాయిలు మరియు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేశారు అనంతరం ఆటో సర్కిల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణప్ప, మహమ్మద్ రఫీ, పార్టీ నేతలు చలపతి, చిన్నికృష్ణ , నియాజ్ అహ్మద్, విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, మెకానిక్ చాంద్ బాషా, బాలు, సుబ్రి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేసేటువంటి పారిశుద్ధ కార్మికులకు జిల్లా వ్యాప్తంగా సుమారు 5 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం యూని యన్ జిల్లా నాయకులు నగోమి అధ్యక్షతన నిర్వహించడం జరిగిం ది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఅనేక సందర్భాల్లో వివిధ రూపాల్లో పోరాటాలు చేసిన అధికారులు దృష్టికి జిల్లా అధికా రులకు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. సంబంధించిన కాంట్రాక్టర్ విజయవాడలో కూర్చుని జీతాలు అడిగితే ఈరోజు రేపు అని చెప్పి వాయిదా వేస్తూ ఇప్పుడు పూర్తిగా ఫోన్ తీయడం మానేశారు ప్రభుత్వాలు మారుతున్న కార్మి కుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. కనీస వేతనం కూడా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెట్టడం న్యాయమని ఏఐటీ యూసీగా డిమాండ్ చేస్తున్నాము . కార్మికులకు కనీసం యూని ఫామ్ ఇచ్చి ఆరు సంవత్సరాలుగా వస్తుంది ఎప్పటికీ యూనిఫామ్ కూడా ఇవ్వడం లేదు గుర్తింపు కార్డు లేదు కార్మికుల నుంచి వసూలు చేస్తున్న ఈఎస్ఐ డబ్బులు కరిన ఈఎస్ఐ వర్తింపడం లేదు. నగరిలో వంద పడకల హాస్పిటల్కు కనీసం 25 మంది పనిచేయాల్సిన చోట 19 మందితోనే పని చేపిస్తున్నారు. కావున పని భారాన్ని దక్కించి కార్మిక సంఖ్య పెంచాలి ఇప్పటికైనా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కార్మికుల సమస్యలను వారి కుటుంబ బాధలను దృష్టిలో పెట్టుకొని జీతాలు విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకొని కార్మికుల ఆదుకోవాలని ఏ ఐ టి యు సి గా డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ .నాగరాజు చిత్తూరు కార్యదర్శి దాచే చంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి నాయకులు విజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాజేష్ నగోమి సుమతి ఉష అషా మల్లీగమ్మ సెల్వి రాజేశ్వరి సుజాత అముద రాజశేఖర్ కార్మికుల పాల్గొన్నారు.

రేపు జరగబోయే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

– మాజీ నాయకులు మున్నా

విశాలాంధ్ర – పుంగనూరు : విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. మాజీ నాయకులు మున్నా మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులు, విద్యార్థుల సంఘాలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కేజీబీవీ హాస్టల్స్ లో మెస్ మరియు కాస్మోటిక్ చార్జెస్ పెంచాలని అలాగే పెండింగ్లో ఉన్న అమ్మఒడి విద్యా దీవెన వసతి దీవెన పథకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా చేస్తున్న రాష్ట్రవ్యాప్త సంక్షేమ హాస్టల్ సమస్యల సర్వేలో భాగంగా సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రేటెడ్ బిల్డింగ్ లో ఉన్నటువంటి విద్యార్థులకు సొంత భవనాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వమిచ్చే మెనూని సక్రమంగా అమలు చేయాలని మెనూ సక్రమంగా అమలు చేయని వార్డెన్లపైన రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని, అలాగే సంక్షేమ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్ వాచ్మెన్ కుక్ పోస్టులను భర్తీ చేయాలి. జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రభుత్వ హాస్టల్లో మహిళా విద్యార్థులు స్నానము చేసేటటువంటి గదులకి డోర్ తలుపులు లేవని మరికొన్ని హాస్టల్లో స్నానం చేయడానికి నీళ్లు కూడా విద్యార్థులే బయటనుంచి వెళ్తున్నారని దీనివల్ల ఆడపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని దీనిపైన జిల్లా కలెక్టర్ గారు తక్షణమే తనిఖీలు నిర్వహించి సమస్యలు ఉన్నచోట పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 6న జరిగే చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు అన్ని నియోజకవర్గాల నుండి విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వజ్జావారిపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కరువు

– సకాలంలో రాని వైద్యులు

విశాలాంధ్ర- తిరుపతి : ఓజిలి మండలంలోని వజ్జావారిపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యం కరువైంది. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని వారికి చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకు నేందుకు అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసి డాక్టర్లను ,వైద్య సిబ్బంది నియమించి వీరికి వేలాది రూపాయలు జీతం రూపంలో నెలనెలా ఖర్చు చేస్తున్నది. అయితే ప్రజాధ నాన్ని జీతంగా తీసుకొని వైద్య సేవలు చేయాల్సిన డాక్టర్లు ప్రజా ఆరోగ్యం పై వజ్జావారిపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోజంతా కూలి పని చేయనిదే పూట గడవని పేద ప్రజలు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వందలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించుకునే స్తోమతి లేక వజ్జవారి పాలెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వైద్యులు అందుబాటులో లేక పోవడంతో అనారోగ్యం పాలైన ప్రజలు అరచేతుల ప్రాణం పెట్టు కుని బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్న సందర్భాలు వజ్జవారి పాలెం ఆసుపత్రి పరిధిలో ఉన్న గ్రామీణ ప్రజలు జీవం సాగిస్తున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు ఆసుపత్రికి 50 కిలోమీటర్లు పైగా పట్టణాల్లో కాపురం ఉంటూ సకాలములో ఆసుపత్రికి రావడంలేదని ప్రజలు పలువురు తెలియజేస్తున్నారు. ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు అందుబాటులో లేకపోవ డంతో మహిళా వైద్య సిబ్బంది వైద్య సేవలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత వైద్య అధికారులు స్పందించి సకాలంలో డాక్టర్లు ఆసుపత్రికి వచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి పల్లెను అభివృద్ధి చేసుకుందాం

విశాలాంధ్ర - పలమనేరు : నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేసుకుందామని నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలంటూ పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సూచించారు. పలమనేరు మండలంలోని పది పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు మరియు బూత్ ఇంచార్జ్లతో స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... ప్రభుత్వం అందించే అన్ని పథకాలు లబ్ధిదారులకు చేరువ కావాలన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని నాయకులు బాధ్యతగా భావించి పని చేయాలన్నారు. పంచాయతీల వారీగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకుందామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని నాయకులను ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నాగ రాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, బాలాజీ నాయుడు, జగదీష్ నాయుడు, మల్లీశ్వర్ రెడ్డి, పెద్దబ్బ, స్వతంత్ర బాబు మరియు జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధ మత మార్పిడి

అన్యమతస్తుల దౌర్జన్యాలపై బీజేపీ నేతలు నిరసన

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : నిర్బంధ మత మార్పిడి! అన్యమతస్తుల దౌర్జన్యాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రటరీ, శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధులు భానుప్రకాశ్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు నేతృత్వంలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఎదుట బీజేపీ కార్యకర్తలు, నేతలతో కలిసి భారీ స్థాయిలో ధర్నా నిర్వహించారు. "భారత్ మాతా కీ జై," 'హిందువులపై అన్యమతస్తుల దౌర్జన్యం నశించాలి,' "కాపాడుకుందాం కాపాడుకుందాం హిందువుల ఐక్యత" అని నినాదాలతో బీజేపీ కార్యకర్తలు హోరెత్తించారు. అనంతరం కోలా ఆనంద్, భానుప్రకాశ్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు మీడియాలో మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో అన్యమతస్తుల మతమార్పిడి దౌర్జన్యాలు ఎక్కువైనాయని తెలిపారు. వారి ఆగడాలు శృతిమించితే తగిన గుణపాఠం చెబుతామని బీజేపీ నేతలు హెచ్చరించారు. గత మూడు రోజుల క్రితం ఏర్పేడు మండలంలోని మునగలపాలెం గ్రామం నందు గల పెమ్మసాని వెంకట్రామనాయుడుని, వారి యొక్క కుటుంబ సభ్యులను క్రిస్టియన్ మతంలో చేరాలని, యేసు నిన్ను రక్షిస్తాడని, మీరు మత మార్పిడి జరిగితే మీకు ప్రతి నెల జీతం లాగా డబ్బులు ఇస్తామని చెప్పడంతో వెంకట్రామ నాయుడు మాట్లాడుతూ, నేను పక్క హిందువుని అని చెప్పిన వారు వినకపోవడమే కాకుండా దుర్భాషలాడారన్నారు. అనంతరం వెంకట్రామ నాయుడు మీద అక్రమ కేసులు ఏర్పేడు పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టిన అన్యమతస్తులు. దానిని పోలీస్ యంత్రాంగం వెంకట్రామ నాయుడు మీదే తప్పుడు కేసులు నమోదు చేశారని బీజేపీ నేతలు వాపోయారు. బాధితులైన వెంకట్రామ నాయుడుకి అండగా, హిందూ మత రక్షణలో భాగంగా పోలీసు స్టేషన్ ధర్నా నిర్వించిన అనంతరం స్థానిక స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ శ్రీనివాసు గారితో కేసుకు సంభందించిన వివరణలు కోరుతూ అన్యమస్తులపై తగున్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో జిల్లా స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని, వెంటనే నాయుడు మీద ఉన్న కేసుని ఉపసంహరణ చేసుకొని, తిరిగి దౌర్జనానికి పాల్పడిన అన్యమతస్తులపై కేసు నమోదు చేయాలని కోలా ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామంచి శ్రీనివా సులు, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్, జిల్లా సెక్రెటరీ మేళగారం సుబ్రమణ్యం రెడ్డి, వరప్రసాద్, కొండేటి గోపాల్, పునగంటి భాస్కర్, మండల అధ్యక్షులు జీపాలెం తేజోవతి, ప్రధాన కార్యదర్శులు పుణ్యం ఢీల్లీ కుమార్ రెడ్డి, గునకల వెంకటసుబ్బయ్య, జి. దాము రాయలు, కుప్ప ప్రసాద్, జీవి అమర్నాద్, సొట్ట సుకుమార్, రమేష్, యాదవ్, మెండు బాలగురవయ్య, నరేష్, యుగంధర్, కోలే షణ్ముగం, విజయ కుమార్, మణి, తానికొండ్ల భరత్, సజ్జల హరీష్, వినోద్, ఢిల్లీ, చెంచురెడ్డి, సుధాకర్, నాని, సాయి, సిద్దూ, పవన్, కోలా మురలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పట్టణంలోని 12,13 వార్డులు ఎంజి స్ట్రీట్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా ముత్యాలమ్మ గుడి వీధి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల నందు సచివాలయ ఏఎన్ఎం అంకమ్మ ఆధ్వర్యంలో బాలింతలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్ లు సురేఖ, జమీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలింతలను ఉద్దేశించి ఏఎన్ఎం అంకమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ పుట్టిన అరగంటలోపు పట్టించాలని, మురిపాలలో బిడ్డకు అవసరమైనటువంటి రోగ నిరోధక శక్తి, పోషకాలు ఎక్కువగా ఉంటాయని, అదే మొదటి టీకా వంటిదని, ఆరు నెలల తరువాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను రెండు సంవత్సర ముల వరకు పట్టించాలని తెలియజేశారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి,బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బాలింతలు, అంగన్వాడి హెల్పర్లు రాధమ్మ, ఆశ, సచివాలయ నర్సులు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో అన్న క్యాంటీన్కు మరమ్మతులు

– మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆగస్టు 15 వ తేది నుంచి అమలు చేయ నున్న అన్న క్యాంటీన్ ను మరమ్మ తులకు సుమారు 10 లక్షల రూపా యలు వెచ్చించినట్లు శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. ఆయన సోమవారం అన్న క్యాంటీన్ మరమత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా అన్నా క్యాంటీన్ కు గచ్చు వేయడం, అద్దాల కిటికీలు ఏర్పాటు చేయడం, స్టీల్ స్టాండ్లు కుర్చీలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్న అన్న క్యాంటీన్ మరమ్మతుల గురి కావడంతో సుమారు పది లక్షల రూపాయలు వెచ్చించి అన్న క్యాంటీన్ మరమత్తులు చేశామని తెలిపారు. ఆగస్టు 15 వ తేది అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చేతులు మీదుగా ప్రార్భించనున్నట్లు కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.

ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్‌లో తరగతులను పరిశీలించిన విసి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఇంచార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు ఈ రోజు మధ్యాహ్నం ఆర్ట్స్ బ్లాక్ లోని తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు మొదలైన శాఖలను తనిఖీ చేశారు. విద్యార్థుల గైర్హాజరుపై ఆచార్యులను వివరణ కోరారు. క్లాసులు, విద్యార్థుల హాజరుపై విసి. ఉదాసీనత వహించబోనని విద్యార్థులను సంబంధిత సబ్జెక్టుల్లో లోతైన అధ్యయనం చేయించి జ్ఞానం పెంపొందించే బాధ్యత అధ్యాపకులపై వుందని వారు శాఖాధ్యక్షులకు తెలియజేశారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: పుట్టిన బిడ్డకి తల్లిపాలు పట్టించడం ద్వారా ఆ బిడ్డ ఆరోగ్యంగా, శ్రేయస్కరంగా ఉంటుంది అని తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి వివరించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమని,పుట్టిన బిడ్డకి వ్యాధినిరోధక శక్తిని పెంచడంలో తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తల్లిపాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా నెరబైలు అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమములో అంగన్వాడి సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, మహిళాపోలీసు, సంఘమిత్ర ,తదితరులు పాల్గొన్నారు.

రెడ్ సంస్థ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - గూడూరు: స్థానిక త్యాగరాజువీధి లోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ , ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా గాపొత్తూరి విజయకుమారి వ్యవహరించి ఐదు వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతీ నెల క్రమం తప్పకుండా రెడ్ సంస్థ సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మండలి కార్యదర్శి విష్ణువందన, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తనూజ రెడ్డి,సభ్యులు స్నేహలత రెడ్డి,శశిరేఖ,లక్ష్మి గార్లు ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, కోడిపర్తి శ్రీధర్,వల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

విశాలాంధ్ర - చంద్రగిరి: తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం (ఆర్‌హెచ్‌టిసి) హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.శశికళ ఆధ్వర్యంలో నూకలగుంట గ్రామంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ పి.శశికళ తల్లిపాలపై గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు,అవగాహన కల్పించారు. ప్రతి తల్లి ప్రసవమైన ఒక గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకే టర్ ఎమ్. టాటా బాయి, సూపర్వైజర్ నారాయణ రాజు, ఏఎన్ఎంలు గిరిజ, శశిరేఖ మరియు వెలుగు సిసి సుధాకర్ నూకలగుంట గ్రామంలోని తల్లులు విరివిగా పాల్గొన్నారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మతల్లి దేవస్థానంవద్ద సోమవారం అమ్మవారి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ప్రారంభం కావడంతో అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, నాయుడుపేట గ్రామమహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సత్యవేడు తహసీల్దారుగా టీవీ సుబ్రమణ్యం బాధ్యతలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు తహసీల్దార్గా టీవీ సుబ్రహ్మణ్యం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యం లో వేరే జిల్లా నుంచి ఎన్నికల విధులు నిర్వర్తించిన తహసిల్దార్లను వారి వారి జిల్లాలకు ఇటీవల బదిలీ అయ్యారు.ఈ క్రమంలో సత్యవేడు తహసీల్దారుగా టీవీ సుబ్రహ్మణ్యంను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో తహసిల్దార్గా టీవీ సుబ్రమణ్యం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

ఐటిఐ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నిర్వహణ, పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తడ : మండల కేంద్రమైన తడలోని ఐటిఐ కళాశాలను సోమవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఐటిఐ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రత ,ఉపాధ్యాయుల కొరత, ఐటిఐ నిర్వహణ , పనీతీరు పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేసారు. అయితే కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే విజయ్ శ్రీ కి కళాశాలలో ఉపాధ్యాయుల కొరత కొట్టొచ్చినట్లు కనబడింది. విద్యార్థులు మాత్రం 160 మంది చదువుతున్న ఉపాధ్యాయులు మాత్రం ముగ్గురే క్లాసులు నిర్వహించ తున్నట్లు తెలిసింది. వీటిపై తెలుసుకునేందుకు ప్రిన్సిపాల్ ఎక్కడని అడుగగా రెండు రోజులుగా సెలవులో వున్నట్లు తోటి ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు తెలిపారు . అనంతరం ఐటిఐ కళాశాలలో తరగతి గదులను పరిశీలించారు .తరగతి గదులు అపరిశుభ్రంగా బూజు పట్టి గదుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తడ మండలం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు మంచి శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశాలు ఉన్నా కూడా కళాశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు శిక్షణ ఇచ్చేందుకు ఉపాధ్యాయులు లేకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఐటిఐ లోనున్న ఉపాధ్యాయులు శిక్షణ ఏ రకంగా అందిస్తున్నారని, మౌళిక వసతులు సక్రమంగా వున్నాయా అని అడిగితెలుసుకున్నారు . అనంతరం కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా వున్నట్లు, త్రాగునీరు సక్రమంగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ పనితీరు పట్ల అసంతృప్తి వెళ్లగక్కారు. రేపే ప్రిన్సిపాల్ వచ్చి నన్ను కలవాలని అక్కడ నున్న ఉపాధ్యాయులకు తెలియ జేశారు . ఎం ఎల్ ఏ వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి, బొమ్మన పళని, భాస్కర్, సుధాకర్ , దేశప్పన్,వెంకయ్య తదితరులు ఉన్నారు

మూడు మోటర్ సైకిల్ దగ్ధం-తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని పొలిరెడ్డి పాళెం గ్రామంలోని గంగబత్తిన మస్తానయ్య ఇంటో ఉన్న రెండు స్కూటీలు,ఇంకొక మోటర్ సైకిల్ మంటలు రగిలి మాడిపోయిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.స్థానికులు వివరాలు మేరకు పొలిరెడ్డిపాళ్లెం గ్రామానికి చెందిన గంగబత్తిన మస్తానయ్యవి ఓ స్కూటీ, మోటర్ సైకిల్ గొల్లపాళ్లెం గ్రామానికి చెందని ఎస్‌కె రహనా మోటర్ సైకిల్ ఆదివారం మస్తానయ్య ఇంట్లో భద్రపరిచారు.ఒక్కసారిగా మంటలు అక్కడ ఉన్న మోటర్ సైకిల్‌పై మంటలు రావడంతో ఇంట్లో ఉన్న వారు బయటకి పరుగులు తీసి వాటిని అదుపు చేసే ప్రయత్నం చేయగా మంటలు అదుపు చేయలేకపోయారు.వెంటనే సూళ్లురుపేట అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు.దీంతో తృటిలో ప్రమాదం తప్పిందని మస్తానయ్య వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ విషయంపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

సమాచార హక్కు 2005 యాక్టు పట్టించుకోరా..?

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల కేంద్రంలోని రాజాకుమారస్వామి రాజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని బేఖాతర్ చేస్తున్నారు. గతంలో కొన్ని సంవత్సరాల క్రితం పదవీవిర మణ చేసి అద్యాపకురాలు పీ.ఉమాసుందరి, అలాగే సంవత్సరం క్రితం బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ కే.బాలసుబ్రమణ్యంరాజు, అదే విధంగా జూన్లో పదవీ విరమణ పొందిన బంగారయ్య పేర్లు నేటికీ దర్శనమిస్తోంది. కళాశాల సమాచారం కోసం వచ్చే విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు. గ్రామస్తులు సమాచార హక్కు బోర్డులో కళాశాల నుంచి వెళ్లిన వారి పేర్లు దర్శన మిస్తుండటంతో అవాక్కు అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమాచార హక్కు బోర్డులోని పేర్లు మార్చి ప్రస్తుతం విధుల్లో ఉంటున్న అధికారుల పేర్లు నమోదు చేయాలని పలువురు. కోరుతున్నారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ పీ.స్వరూప విధుల్లో చేరి సంవత్సరం కాలమైనా సమాచార హక్కుబోర్డు పై దృష్టి సారించక పోవడం విమర్శలకు తావిస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలంటున్నారు.

7న నగరిలో ప్రత్యేక విద్యుత్ ఆదాలత్

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రనాయక్



విశాలాంధ్ర- సత్యవేడు: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 7వ తేదీన నగరిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని నాగలాపురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రనాయక్ పేర్కొన్నారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పుత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధికి సంబంధించి నగరి వీవీకే ఫంక్షన్ హాల్లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఆగస్టు ఏడో తేదీ బుధవారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ అదాలత్ జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో చైర్ పర్సన్,రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి,ఆర్థిక సభ్యులు కె రామమోహన్ రావు,సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీకుమార్, స్వతంత్ర సభ్యులు ఈశ్వరమ్మ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

విద్యార్థులు మత్తుకు బానిసలు కావొద్దు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ , స్వచ్ఛంద సేవా సంస్థ రాస్ ఐఆర్‌సిఏ సహకారంతో పొగాకు, గుట్కా మత్తు పదార్థాల నిషేధం మీద అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ యువత పొగాకు ఉత్పత్తుల వాడకం వలన దుష్పరిణామాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కౌన్సిలర్ వి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలో మత్తుకు బానిస కావద్దు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ పొగాకు వాడకం ప్రాణానికి హానికరం అని తెలిసినా, సరదాగా మొదలైన అలవాటు వ్యసనంగా మారి ప్రాణాలనే బలి తీసుకుంటుందని, మనదేశంలో ఏటా సుమారు13.5 లక్షల మంది పొగాకు వాడడం వల్ల మరణిస్తున్నారని పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజలకు ప్రజారోగ్యానికి సమాజానికి పర్యావరణానికి హాని కలుగుతుందని, ఈ పొగాకు ఉత్పత్తుల నిషేధం లో ప్రతి యువత భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ వీర్ ఎడ్యుకేటర్ ఎం. దామోదరం, కళాశాల అధ్యాపకులు డాక్టర్ హరిబాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సీఎన్ లత,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీ అఖిలభారత యాదవ యువజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా శంకర్ యాదవ్

విశాలాంధ్ర : తిరుపతి : ఏపీ అఖిలభారత యాదవ యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తిరుపతికి చెందిన టిడిపి యువ నేత, ఏపీ అఖిలభారత యాదవ యువజన మహాసభ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర యాదవ్ ను నియమించారు. ఈ మేరకు ఢిల్లీలో నేషనల్ అఖిలభారత యాదవ మహాసభ సంఘం అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శంకర్ యాదవ్ నియామక పత్రాన్ని ఆ సంఘం నేషనల్ అధ్యక్షులు మహేష్ యాదవ్, నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ నత్తు నరేంద్ర యాదవ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగలరావు చేతుల మీదుగా శంకర్ యాదవ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఏపీ అఖిలభారత యాదవ యువజన మహాసభ సంఘంలో చురుగ్గా పనిచేస్తున్న శంకర్ యాదవ్ కు ఏపీ అఖిలభారత యాదవ యువజన రాష్ట్ర మహాసభ సంఘం అధ్యక్షులుగా నియమించడం జరిగిందని, నేటి నుండి శంకర్ యాదవ్ సంఘం బలోపేతానికి అలాగే యాదవ జాతి ని సామాజిక ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎంతో నమ్మకంతో ఏపీ అఖిల భారత యాదవ యువజన మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు శంకర్ యాదవ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

10న ఆదిశంకరలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-గూడూరు: ఈ నెల 10వ తేదీన గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ మురగదాస్ పేర్కొన్నారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మురగదాస్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అనేక బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, దివ్యాంగులు కూడా జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఇమ్మానుయేల్, విజయనిర్మల పాల్గొన్నారు.

ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: చిల్లకూరు మండలంలో సామాజిక తనిఖీల్లో భాగంగా తొలగించిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బి.కె.ఎం.యు జిల్లా కార్యదర్శి ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చిల్లకూరు మండలంలో 16మంది ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను డ్వామా పి.డి. తొలగించడం బాధాకరమన్నారు. సామాజిక తనిఖీల నెపంతో చిరు ఉద్యోగులను తొలగించడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. డ్వామా పిడి చట్టంలోని నిబంధనలు అనుసరించి నిర్ణయాలు తీసుకోవాలని, స్వంత నిర్ణయాలు కాదు అని పేర్కొన్నారు. ఇకనైనా వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సి.పి.ఐ నియోజక వర్గ కార్యదర్శి శశి మాట్లాడుతూ సామాజిక తనిఖీల నెపంతో చిరు ఉద్యోగులను తొలగించడం సరి కాదు అన్నారు. డ్వామా పిడి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా గ్రామీణ అభివృద్ధి సంస్థ అంశాలను పరిగణలోకి తీసుకొని వారిని విధుల్లోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీవో కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.కె.ఎం.యు గూడూరు నియోజక వర్గ అధ్యక్షులు వడ్డీ పల్లి అంకయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎం బెటి చంద్రయ్య, ఏఐటియుసి కార్యదర్శి నారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గూడూరు నియోజకవర్గ కన్వీనర్ సి.వి.ఆర్ కుమార్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి చిన్న పిల్లల విభాగము నందు ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాల సందర్భంగా రుయా ఆసుపత్రి ప్రాంగణంలో రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ఆదేశాల మేరకు, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమని నినాదాలతో ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ జి.రవి ప్రభు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వెంటనే ఇచ్చే పసుపు రంగు పాలలో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడమే కాకుండా, వారి మెదడు వికసించేందుకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు.

తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేష్టం

రాష్ట్ర మహిళమోర్చ కార్యదర్శి చాగణం శైలజ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమని, తల్లి పిల్లలు పాలు ఇవ్వడం వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా వుంటారని రాష్ట్ర మహిళమోర్చ కార్యదర్శి చాగణం.శైలజ తెలిపారు. ఆగస్ట్ 1వ తారీఖు నుండి 7వతేదీ వరకు జరుగుతున్న తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా శైలజ అధ్వర్యంలో సోమవారం కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళమోర్చ కార్యదర్శి చాగణం.శైలజ మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమని, తల్లిపాలు తాగడం వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా వుంటారని తల్లులకు అవగాహన కల్పించారు. బాలింతలకు బ్రెడ్లు, బిస్కెట్స్, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లామహిళామోర్చ ఉపాధ్యక్షురాలు రామ్ ఉమాసింగ్, ప్రమీల, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలో ఏఐటియుసి గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైఎస్ మణిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు పరుస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా పల్లె నుండి ఢిల్లీ దాకా పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేయబోతున్నదని అందుకు మన రాష్ట్రం విశాఖపట్నం వేదిక కానున్నదన్నారు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాల్లో ఈ పోరాట కార్యక్రమానికి రూపకల్పన జరగనున్నదని, 3వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మిక వర్గం మరిన్ని కష్టాలలో కూరకపోతోందని, బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఏఐటియుసి ప్రైవేట్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి సాధించిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని కూడా ఈ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని దీనికి వ్యతిరేకంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం పునరుద్ధరణకై పోరాట కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు. అలాగే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో సాగిన పోరాటం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి విశాఖపట్టణంలో సాధించుకున్న విశాఖ ఉక్కును నరేంద్ర మోడీ ప్రభుత్వం అప్పణంగా అమ్మడానికి ప్రయత్నం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాడుతుందని, దానికి సంపూర్ణ సహాయ సహకారాలను ఏఐటియుసి అందిస్తుందన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుందన్నారు. అలాగే ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు, వీధి వర్తక వ్యాపారస్తులందరికీ కూడా సంక్షేమ చట్టం ఉండాలని అందుకోసం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని ఇలాంటి కార్మిక వర్గ సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదలి సెప్టెంబర్ మూడవ తేదీన జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు డీ.రజాక్. గోవిందు, రసూల్, రఫీ, భాను, లప్ప, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త అపార్ట్‌మెంట్ల దగ్గర మౌలిక వసతులు కల్పించండి

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీరాములు

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11:30 గంటలకి భవన నిర్మాణ కార్మికులు తిరుపతి మహానగరంలో వేలాదిమంది పనిచేస్తున్నారు. వీరందరూ గ్రామాల నుంచి వచ్చి ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి తిరుపతి మహానగరంలో భవననిర్మాణ కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్నారు. కార్మికులు ఉదయం 7 గంటలకు పనికి పోయి సాయంత్రం ఏడుగంటల వరకు పనిచేస్తారు. మహిళా కార్మికులకు గాని ఇతర కార్మికులకు టాయిలెట్ సౌకర్యం, త్రాగునీరు వసతులు సక్రమంగా అమలు చేయకపోగా వారు అనారోగ్యాన పడే పరిస్థితి ఎదురవుతుంది. కిడ్నీలు పాడవుతూ తీవ్రమైన వడదెబ్బకు గురవుతూ దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని కనీస సౌకర్యాలు బిల్డర్స్ ద్వారా అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. అడ్డాల వద్ద షెల్టర్ ఏర్పాటు చేసి కార్మికులకు సౌకర్వంతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తిరుపతి మహానగరంలో వేలాదిగా భవనాల నిర్మిస్తున్నారు వారు సంక్షేమ బోర్డుకి 1 శాతం కట్టాల్సి ఉండగా కొందరు సక్రమమైన పద్ధతిలో కట్టకపోగా లేబర్ ఆఫీసర్లు అది సక్రమంగా వసూలు చేయకుండా భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. అధికారులు స్పందించి 1 శాతం వసూలు చేసి సంక్షేమ బోర్డులో జమ చేయాలని, సమస్యలు పరిష్కారమయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులను సమీకరించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి నగర అధ్యక్షులు కేవైరాజ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఉప్పు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గం వడమాలపేట మండలం టిసి అగ్రహారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం మరియు లేగదూడల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. బలిష్టంగా ఉన్న మూడు దూడలను జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులచే గుర్తించడం జరిగింది. ఈ ముగ్గురు పాడి రైతులకు ఒకటి రెండు మరియు మూడు బహుమతులను నగరి శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ లేగ దూడల పెంపకం పట్ల పాడి రైతులకు అవగాహన కలిగించే దిశగా జరిగే ఇటువంటి కార్యక్రమములను భవిష్యత్తులో మరెన్నో జరపాలని పాడి పరిశ్రమ అభివృద్ధికి తాను కృషి చేస్తానని పాడి రైతులు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మినీ గోకులం పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని రాయితీ ద్వారా పశువుల షెడ్లు నిర్మించుకోవాలన్నారు.

స్మశానవాటికకు స్థలం కేటాయించండి

సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఇందిరా నగర్, గాంధీనగర్, ప్రాంతాల్లోని ముస్లింలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా కోరారు. స్థానిక ముస్లింలతో కలిసి సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డివో కిరణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, గాంధీనగర్, జగనన్న కాలనీ, టిడ్కో గృహ సముదాయల్లో సుమారు 500 మంది ముస్లీం కుటుంబాలు నివసిస్తున్నాయ న్నారు. ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేసుకొనేందుకు సుమారు 4 కిలో మీటర్లు పరిధిలో గల కోర్టు సెంటర్ వద్ద వున్న స్మశాన వాటికకు తీసుకువెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి ఇందిరమ్మ కాలనీ ఐదవ వీధిలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక ఎకరా స్థలము స్మశానవాటికకు కేటాయించాలని కోరారు. ఈయన వెంట స్థానిక ముస్లీంలు సుభాన్, నజీర్, జీలాని తదితరులు ఉన్నారు.

ఓజిలి తహసీల్దార్‌గా పద్మావతి

విశాలాంధ్ర-చిత్తూరు: మండల కేంద్రమైన ఓజిలి తాహసిల్దారిగా సోమవారం ఎ.పద్మావతి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తాహసిల్దార్ నాంచార య్య గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన తాహసిల్దార్ పద్మావతిని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, సీనియర్ నాయకులు కంకణాల సత్యవర ప్రసాద్ నాయుడు, పాడే వెంకటసుబ్బయ్య, వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

సేవా దృకృథం ఉన్న వారిని స్కూల్ కమిటీ చైర్మన్‌గా నియమించండి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ఈనెల 8న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ కమిటీ ఎన్నికలలో సేవా దృకృథం ఉన్న వారిని కమిటీ చైర్మన్‌గా ఎన్నుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం పిచ్చా టూరులో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించేందుకు నాంది పలికారన్నారు. ఇందులో భాగంగా పాఠశాల కమిటీలు నియమించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సత్యవేడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలోని స్థానిక తెలుగుదేశం, బిజెపి, జనసేన శ్రేణులు ఐకమత్యంతో ఈ ఎన్నికలను దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయా పాఠశాల పరిధిలోని హెచ్ఎం, ఎంఈఓలతో సమన్వయం చేసుకొని సేవా దృకృథం, పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే వారిని స్కూల్ కమిటీ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా, సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

'స్టూడెంట్ నేషన్' వాలంటీర్స్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - చంద్రగిరి: సామాజిక సేవలు నిర్వహించడంలో స్టూడెంట్ నేషన్ వాలంటీర్స్ సేవలు ప్రశంసనీయమని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నాదముని రెడ్డి అన్నారు. అన్నమాచార్య కళాశాలలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, బ్లడ్ బ్యాంక్ మరియు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సాంకేతిక సహకారంతో కళాశాలకు చెందిన స్టూడెంట్ నేషన్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు 300 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో రక్తం కోసం కొట్టుమిట్టాడుతున్న బాధితులకు రక్తం దానం చేయడం సామాజిక అవసరమన్నారు. రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటు అన్నారు. కళాశాల స్థాయిలో యువత తప్పనిసరి రక్తదానం చేయాలన్నారు. మా విద్యార్థులు సామాజిక స్పృహతో వాలంటీర్స్‌గా ఏర్పడి తరచూ చేస్తున్న కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలనీ, కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం స్టూడెంట్ నేషన్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు కె. సాయి చౌదరి, డి.త్రివిక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మా చైర్మన్ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.నాదమునిరెడ్డి ప్రోత్సాహంతోనే ఇంతటి మెగా క్యాంప్‌ని విజయవంతంగా నిర్వహించగలిగినట్లు తెలిపారు. ఆదేవిధంగా తమ కళాశాలకు చెందిన ఏఐడిఎస్ హెచ్ది బాలాజీ, ఫ్యాకల్టీలు గాయత్రి, సరోజ, రెడ్ క్రాస్ సొసైటీ పూర్తి స్థాయిలో సహకారం అందించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ తరపున ప్రిన్సిపాల్‌కు, స్టూడెంట్ నేషన్‌కు షీల్డ్, అవార్డులు ప్రధానం చేసి అభినందనలు తెలిపారు.

భూ స్వామి చెర నుండి భూమిని ఇప్పించండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామంలో భూ స్వామి చెర నుండి పేదల భూమిని ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంఘం గూడూరు నియోజకవర్గ కన్వీనర్ సి.వి.అర్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్ కుమార్‌కి విందూరుకి చెందిన రైతులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.వి.ఆర్ కుమార్ మాట్లాడుతూ విందూరు గ్రామానికి చెందిన రాగమ్మకి చెందిన 3.71 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన ఓ భూ స్వామి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్వాధీనం చేసుకున్నారు అన్నారు. గత 26 సంవత్సరాలుగా వారు సాగు చేసుకుంటున్నారన్నారు. భూ స్వామి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమి ఆక్రమించుకున్నాడని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రికార్డులు పరిశీలించి భూ కబ్జాదారుడు నుంచి భూమిని ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి, పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ, అంకయ్య, వెంకటయ్య, రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌ను కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్‌ను యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్‌ను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలను తహసీల్దార్‌కు వివరించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార దిశగా కృషిచేస్తానని, దానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దేవ సుందరం, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటేష్, మాజీ సర్పంచ్ పుష్పరాజ్, జ్యోతిశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో సుమన్ కుమార్ పర్యటన.. డస్ట్‌బిన్లు పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ పర్యటన మొదలైంది. నారాయణవనం మేజర్ పంచాయతీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చెప్పిన ఫైనాన్స్ కమిటీ సభ్యులు త్రికోణ టి.సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణ కోసం పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని, అలాగే దోమల ఉత్పత్తి పెరగదన్నారు. ప్రజలందరూ కూడా పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకొని ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలను వేయకుండా కేంద్ర ప్రభుత్వం అందించే డస్ట్‌బిన్‌లోనే వెయ్యాలని కోరారు. భాస్కర్ అంతకుముందు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా గజా పూలమాలతో ఆయనని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్.భాస్కరన్ బోస్ ఎంపీడీవో కృష్ణమూర్తి, డిప్యూటీ డిఇఓ ప్రభాకర్ రాజు, నారాయణవనం సర్పంచ్ శారదమ్మ గణేష్ పంచాయతీ ఈవో షణ్ముగం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుకన్య, వెలుగు ఏపీఎం మమత, తెలుగుదేశం పార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ ఊరప్ప, కే.శివకుమార్, మొయిద్దీన్, పీకే.గణేష్, బాబుచిన్న, దొరైమునిబాబు, పురుషోత్తం, సురేష్, గాండ్ల నాగరాజుసుధా బాబు మురుగేశం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు డిఎస్‌సి ఉచిత కోచింగ్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లాతోపాటు తిరుపతి, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలోని గిరిజన నిరుద్యోగులలు బి.ఇడి-డిఇడి కోర్సులు టెట్ పాసైన ఎరుకల, సుగాలి, యానాది గిరిజన కులమునకు చెందిన నిరుద్యోగ యువతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు అర్హతలు కలిగిన వారికి తిరుపతి పట్టణములో ఉచితంగా డిఎస్‌సి కోచింగ్ ఇవ్వడంతో పాటుగా వసతి, భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఏ.మూర్తి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. బిఈడి డిఈడి పాస్ అయ్యి ఉండి టెట్ నందు ఉత్తీర్ణత కలిగిన షెడ్యూల్డ్ తెగలు నిరుద్యోగ యువతి యువకులందరూ ఉచితంగా డిఎస్‌సి కోచింగ్‌కు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు, విద్యార్హతలు విద్యా శాఖ వారి నిబంధనల మేరకు కలిగిఉండాలన్నారు. కోర్సులలో పాస్ అయిన నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు వారి పూర్తి బయోడేటాతో పాటు వారి విద్యార్హత, కులధృవీకరణ పత్రము, రేషను కార్డు, ఆధారు కార్డు, పాసుపోర్టు సైజు కలర్ ఫోటోతో పాటు బి.ఈడి-డిఈడి కోర్సులలో ఉత్తీర్ణత సాధించిన ధృవీకరణ పత్రము ఇతర సంబంధిత ధృవీకరణ పత్రము నకలులను గెజిటేట్ అధికారి వారిచే ధృవీకరించి సదరు అభ్యర్థుల బయోడేటాకు జతపరచి, పూర్తి చేసిన దరఖాస్తులను, సంబంధిత జిల్లాలకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లలోని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారులకు ఈ నెల 12 సోమవారం సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని తెలిపారు. చిత్తూరు జిల్లాకు సంబంధించిన అభ్యర్థులు కొత్త కలెక్టరేట్ సముదాయం లోని అంబేద్కర్ భవనము నందు మొదటి అంతస్తు జిల్లా గిరిజన సంక్షేము సాధికారిత అధికారి వారి కార్యాలయం చితూరు నందు ఈ నెల 12వ తేది సా.5 గం.లలోపు సమర్పించాలన్నారు. ఇతర వివరముల కొరకు 08572-241056 నందు సంప్రదించగలరని జిల్లా గిరిజన సంక్షేము సాధికారిత అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

తహసీల్దార్ శివరామసుబ్బయ్యకు దళిత నాయకుల సన్మానం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి తాసిల్దార్ శివరామ సుబ్బయ్యను దళిత సంఘాల నాయకులు దుశ్శావాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదురు ఎల్లయ్య మాట్లాడుతూ చంద్రగిరి మండలంలో దళిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తమకు తెలియచేయడానికి ఎస్సీ, ఎస్టి, మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తే తమకు తెలియజేస్తామని వీలైనంత తొందరలో సమావేశం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నామని కోరారు. మండలంలోని అనేకమంది సమస్యల విన్నవించుకోవటానికి వస్తుంటారని తహసిల్దార్ కార్యాలయం ఆనుకొని ఇరిగేషన్, సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నా మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యాలయాలకు వచ్చే ప్రజల ఇబ్బందులు తీర్చడానికి మరుగుదొడ్లు చాలా అవసరమని మా విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని త్వరగా మరుగుదొడ్లు నిర్మాణం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ప్రధాన కార్యదర్శి. శ్రీపతి, బాలసుబ్రమణ్యం, టిడిపి సీనియర్ నాయకులు పత్తిపాటి, పరమాల గోపి, పరమేశం, మనోహర్, త్యాగరాజు, సుబ్రహ్మణ్యం, బాలాజీ. మణి, భాస్కర్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని చేనుగుంట గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెల విజయశ్రీ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అంగన్వాడి కేంద్రంలో 20 మంది విద్యార్థులకు గాను ఆరుగురు విద్యార్థులు మాత్రమే వుండడం పట్ల విస్మయం చెందారు. గత ప్రభుత్వం చేసిన పొరవాట్లని ఇప్పుడు కూడా చేయవద్దని అంగన్వాడీ టీచర్‌ను హెచ్చ రించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను, ఆహారాన్ని అందించాలని అన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ తడ మండల అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి బొమ్మన పళని, వేనాటి శ్రీకాంత్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి: మండల విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలంలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి హాజరైన చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు ఎస్.లలిత కుమారి, కె.భాస్కర్ బాబు మాట్లాడుతూ పాఠశాలలో ఆగస్టు 8వ తేదీ జరగబోవు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను పకడ్బందీగా స్థానిక ప్రజాప్రతినిదులకు తెలియజేసి నిర్వహించాలని సూచించారు. యుడిఐఎస్ఇ పోర్టల్ నందు ఇనాక్టివ్ విద్యార్థులను యాక్టివ్ చేసుకొని పాఠశాల హాజరు పట్టికి, యుడిఐఎస్ఇ నందు ఎన్రోల్మెంట్ కి సరిపోయే విధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని అన్ని సి ఆర్ సి పరిధిలో 3, 4,5 తరగతులకు గణితం బోధించు కి రిసోర్స్ పర్సన్ (కు ఆర్ పి)గా ఒక ఉపాధ్యాయుని సూచించాలని తెలియజేశారు. మధ్యాహ్న భోజనం పథకము రుచికరంగా ఉండి మరియు ఎంతో నాణ్యమైన ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారం విద్యార్థులకు అంది ఇవ్వాలని ఈ విషయంలో ఎటువంటి మినహాయింపులు ఉండకూడదని కచ్చితంగా మెనూ ప్రకారం అమలు చేయాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించు అన్ని కార్యక్రమాలు తప్పనిసరిగా అకాడమిక్ క్యాలెండర్ అనుసరించి నిర్వహించాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు పాఠశాలకు అవసరమైన భౌతిక సదుపాయాలు విషయాలను తెలియపరచి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రధానోపాధ్యాయులు అందరికీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

తహసిల్దార్‌ను సన్మానించిన డీలర్లు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం నూతనం గా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఎం. భగవతి నీసోమవారం మండల రేషన్ షాప్ డీలర్లు సంగం ఆధ్వర్యంలో సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి రెడ్డి, జిల్లా యూనియన్ కార్యవర్గ కార్యదర్శి పి.దానగిరి రెడ్డి, గిరి రాజు, వెంకటేష్ యాదవ్, దాము, ఉన్ని కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు తహసీల్దారు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు తహసీల్దారుగా యు. మధుసూదనరావు సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న శివరామ సుబ్బయ్యను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఆయన స్థానంలో మధుసూదన రావును నియమించారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ... క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. భూ సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు తనకు తెలియచేయాలని కోరారు.

భారీ వర్షంతో వరి రైతులకు తీరని నష్టం

విశాలాంధ్ర-తడ: తడ మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరి రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూసే పరిస్థితి ఏర్పడింది. కోత దశలో నున్న వరి పంట భారీ వర్షానికి నేలకొరిగింది. తడ మండల పరిధిలోని మాంబట్టు, వెండ్లురూపాడు, ఎన్ ఎం కండ్రిగ, పొన్నపాడు, కాదలూరు గ్రామాల్లో ఖరీఫ్ సీజన్లో అధిక స్థాయిలో వరి పంట సాగు చేశారు. చెఱువు నీరు, అరకొర బోరు నీటితో వేసిన వరి పంటను కాపాడు కుంటు వచ్చిన రైతులను వరుణుడు కల్లేర్ర జేయడం తో వరి పంట నెలకొరగడం తో రైతులు ఈ ఏడాది కూడా నష్టాన్ని చవిచూడ వలసిన పరిస్తితి ఏర్పడింది. రాత్రి కురిసిన వర్షాలకు ఎన్ను దశలో వున్న వరి పైరు నెలకొరగడం తో చేతికి అంద వలసిన వరిపంట నీటి పాలు కావడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ అధికారిని కాంచన వరి పంట పొలాలను పరిశీలించారు. రైతులకు వర్షాలవల్ల నష్టపోయిన వరి పంట గురించి ప్రభుత్వదృష్టి కి తెలియ బరిచి రైతులను ఆదుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు

పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజ్ డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసేటువంటి పారిశుద్ధ కార్మికులకు జిల్లా వ్యాప్తంగా సుమారు 5 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం ఆ యూనియన్ జిల్లా నాయకులు నగోమి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఅనేక సందర్భాల్లో వివిధ రూపాల్లో పోరాటాలు చేసిన అధికారులు దృష్టికి జిల్లా అధికారులకు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. సంబంధించిన కాంట్రాక్టర్ విజయవాడలో కూర్చుని జీతాలు అడిగితే ఈరోజు రేపు అని చెప్పి వాయిదా వేస్తూ ఇప్పుడు పూర్తిగా ఫోన్ తీయడం మానేశారు ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. కనీస వేతనం కూడా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెట్టడం న్యాయమని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నాము కార్మికులకు కనీసం యూనిఫామ్ ఇచ్చి ఆరు సంవత్సరాలుగా వస్తుంది ఎప్పటికీ యూనిఫామ్ కూడా ఇవ్వడం లేదు గుర్తింపు కార్డు లేదు కార్మికుల నుంచి వసూలు చేస్తున్న ఈఎస్ఐ డబ్బులు కరిన ఈఎస్ఐ వర్తింపడం లేదు. నగరిలో వంద పడకల హాస్పిటల్కు కనీసం 25 మంది పనిచేయాల్సిన చోట 19 మందితోనే పని చేపిస్తున్నారు. కావున పని భారాన్ని దక్కించి కార్మిక సంఖ్య పెంచాలి ఇప్పటికైనా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కార్మికుల సమస్యలను వారి కుటుంబ బాధలను దృష్టిలో పెట్టుకొని జీతాలు విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకొని కార్మికుల ఆదుకోవాలని ఏఐటియుసి గాడిమాండ్ చేస్తున్నాము. మన జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ దృష్టికి గత నెలలోనే పెండింగ్ జీతాల సమస్యను నగరికి విసిటింగ్ వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎంతవరకు జీతాలు చెల్లించలేదు. అందులో భాగంగా సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ని కలిసి జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. కలవడానికి కార్మిక వర్గం కదిలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు చిత్తూరు కార్యదర్శి దాచే చంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి నాయకులు విజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాజేష్ నగోమి సుమతి ఉష అషా మల్లీగమ్మ సెల్వి రాజేశ్వరి సుజాత అముద రాజశేఖర్ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యాలపై విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం లోని కొత్తపల్లి 33/11 కేవి సెక్షన్ క్రింద పాప సముద్ర, చిత్తపార, దిగువ పిల్లారి కుప్పం, చింత గుంటూరు, రామభద్రా పురం, చలి చీమలపల్లి, బొమ్మసముద్రం, కోటూరు, సింగార పేట, రామాపురం, కొత్తకోట, నారగల్లు మొదలైన పలు గ్రామాలలో ఏక సమయంలో ఏకధాటిగా విస్తృత తనిఖీలు చేపట్టారు, తిరుపతి విజిలెన్స్ విభాగమునకు చెందిన ఈఈ ఆధ్వర్యంలో పూర్ణచంద్రకుమార్, డిప్యూటీ ఈఈ లు హరినాథ్ రాజా, చలపతి, కృష్ణయ్య, శ్రీనివాసరావు, ఏఈలు మరియు సిబ్బంది పాల్గొని ఇందులో పలు గృహ వినియోగాలు దుకాణాలపై దాదులు జరపగా 75 కేసును నమోదు చేసి 3 లక్షల 32 వేల రూపాయలు జరిమానా విధించారు. అక్రమ విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి నూతన తహసీల్దారుగా కేవీఆర్‌వి ప్రసాద్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కె.పుల్లారావు సొంత జిల్లాకు బదిలీకావడంతో నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్ కేవీఆర్‌వి ప్రసాద్ రావు నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు సత్వరమే సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శిరీష, ఆర్ఐ పూర్ణచంద్, వీఆర్వోలు శ్రీనివాసులు రెడ్డి, జయ శంకర్ రెడ్డి, కృష్ణయ్య, ఈశ్వర్ రాజు, ఆదిశేషయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు మహమ్మద్ రియాజ్, మల్లి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మత మార్పిడిని అరికట్టాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: గ్రామాల్లో జరుగుతున్న మతమార్పిడీ విధానాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ హిందువులు ముందుకు రావాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ చైర్మన్ ఎం.జీ. కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీద్రౌపదీ, ధర్మ రాజుల స్వామి ఆలయంలో సమరతసేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని దర్మరక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూవులలో ఎక్కువ మత మార్పిడి జరుగుతుందని వాటిని అరికట్టే విధంగా గ్రామాల్లో హిందూ ధార్మిక కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. హిందూ మతం నుంచి ఇతర మతాలకు మారిన వారిని గుర్తించి హిందూ మతంలో చేర్పించేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రక్షాబంధన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, యువరాజు, నరసింహులు, ఆనంద్. పలువురు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులు వేధింపులు మానుకోవాలి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది అంబేద్కర్ భవనం నందు నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. డిపిఒ ఎంపీడీవో మునిసిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారుల వేధింపులు అరికట్టాలి ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ మంజూరు చేయాలి మొదటి బ్యాచ్ ఉద్యోగులకు 9 నెలల జీతం బకాయిలను, రెండవ బ్యాచ్ ఉద్యోగులకు 5 నెలల జీతం బకాయిలను వెంటనే విడుదల చేయాలి. వార్డ్ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులకు ఔట్ డోర్ వర్క్ ను కేటాయించే జీవో 423 ను రద్దు చేయాలి. సమయవేళలను ఉదయం 5 నుండి 10 కాకుండా 10 నుండి సాయంత్రం 5కు మార్చాలి. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను ఓపిఎస్ పునరుద్ధరిం చాలని కోరడమైనది. పంచాయతీ నుండి మున్సిపాలిటీకి, మున్సిపాలిటీ నుండి పంచాయితీకి ఉద్యోగులను బదిలీలు చేసే అవకాశం కల్పించాలి. ఇతర ప్రభుత్వ ఉద్యోగుల లాగా ఎఫ్ఆర్ఎస్ ఏపీపీ ను ప్రవేశపెట్టాలి. జిఎస్డబ్ల్యూఎస్ అటెండెన్స్ ఏపీపీ ను రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు డి మహేష్ ,గ్రామ వార్డు సచివాలయ సెక్రటరీల యూనియన్ ఇన్చార్జి చాంద్ భాషా చంద్ర ,మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య పుత్తూరు టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కార్యదర్శి ధనపాల్ జనసేన పార్టీ ఇన్చార్జి మహేష్ మున్సిపల్ ఎక్స్ చైర్మన్ యుగంధర్ అంకయ్య ఎక్స్‌వైస్ చైర్మన్ ఆనంద్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించండి

పార్లమెంటులో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్

విశాలాంధ్ర–తిరుపతి: ఇంటర్ మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సోమవారం పార్లమెంటులో డిమాండ్ చేశారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం కోసం ప్రపంచ నలుమూలల నుంచి ప్రతిరోజూ తిరుపతికి లక్షలాది మంది భక్తులు వస్తుంటారని సభ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి ఆధ్యాత్మికంగానే కాకుండా విద్య, వైద్యానికి నిలయం అన్నారు. వ్యాపార నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వస్తుంటారటని అందువలన తాకిడి అధికంగా ఉంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో అత్యంత రద్దీగా ఉండే తిరుపతి బస్ టెర్మినల్ ని నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ అత్యాధునిక ఇంటర్–మోడల్ బస్సు స్టేషన్ (ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను ప్రారంభించిందని అన్నారు. కొత్తగా నిర్మించబోయే ఈ బస్ టెర్మినల్ ముప్పై ఏండ్ల ప్రయాణికులు రద్దీ, ట్రాఫిక్ ఒత్తిడిని పరిష్కరించడం లక్ష్యంగా ఏర్పాటు కానుందని, ఈ కీలకమైన ప్రాజెక్టును పనులను త్వరితగతిన మొదలుపెట్టి పూర్తి చేయడానికి గతంలో పలు ప్రతిపాదనలు ఇవ్వబడ్డాయని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ బస్ టెర్మినల్ నిర్మాణాలను ఈ.పి.సి మోడల్ లో చేయాలనీ ఎంపీ కోరారు. కావున, ఈ దీర్ఘకాల సమస్యను పరిగణలోకి తీసుకుని మోడల్ బస్ స్టేషన్‌ను సత్వరమే ప్రారంభించి, పనులు పూర్తి చేసేలా సహాయాన్ని అందించాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

స్పెషల్ చిల్డ్రన్‌కు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలి: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర – తిరుపతి : రోటరీ క్లబ్, టిటిడి చెన్నై స్థానిక సలహా కమిటీ సంయుక్తంగా స్పెషల్ చిల్డ్రన్ లకు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించాయి. చెన్నై నుంచి శ్రీవారి దర్శనార్థం 1008 మంది స్పెషల్ చిల్డ్రన్ లు సోమవారం ఉదయం రేణిగుంట రైల్వేస్టేషన్ కు చేరుకోగా వీరికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ నుంచి తిరుమలకు స్పెషల్ చిల్డ్రన్ ను తీసుకువెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఈ బస్సు లను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. స్పెషల్ చిల్డ్రన్‌లతో ఎమ్మెల్యే ముచ్చటించారు. కళ్ళు కనప దని బాలుడుతో శ్రీ వెంకటేశ్వర స్వామి ని ఎలా చూస్తావు అని ఎమ్మెల్యే అడగగా నేను చూడకపోయినా స్వామి నన్ను చూస్తాడని సమాధానం ఇచ్చారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల భక్తులకున్న నిజమైన విశ్వాసం ఆ భానుడి మాటల్లో వ్యక్తం అయిందని ఎమ్మెల్యే చెప్పారు. చెన్నై రోటరీ క్లబ్, టిటిడి చెన్నై స్థానిక సలహా కమిటీ స్పెషల్ చిల్డ్రన్ కోసం ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. మానవసేవే మాధవసేవని నమ్మి రోట రీ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు సంతోషకరమన్నారు. స్పెషల్ చిల్డ్రన్స్ కోసం టీటీడీ ఈవో శ్యామల రావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలు ప్రత్యేకంగా దర్శన ఏర్పా టు చేయడాన్ని అభినందిస్తునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహావీర్ బోత్రా, ఈవెంట్ చైర్మన్ పంకజ్ కంకరియా, జనసేన శ్రీకాళహస్తి ఇంచార్జీ వినూత, టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, సుధాకర్, బాబ్జీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలకు కొల్లాగుంట పుట్టినిల్లు

విగ్రహాల కోసం బెంగళూరు, తమిళనాడు వాసులు

విశాలాంధ్ర–కార్వేటినగరం: చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామానికి చెందిన చిన్నారెడ్డి పవన్ కుమార్ గత పది సంవత్సరాలుగా తన సొంత స్థలములో వినాయక విగ్రహాలను అమ్ముతూ ఉన్నారు. చిన్నతనం నుంచి వినాయక స్వామి భక్తుడని, అందుకోసమే తాను వినాయక స్వామి విగ్రహాలు తయారు చేసి అమ్ముతూ ఉంటానన్నారు. ఈ విగ్రహాలను అట్టలతో తయారుచేసి పాండిచ్చేరి నుంచి కూలీలతో పెయింటింగ్ వేయించి అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఐదు అడుగుల నుంచి 14 అడుగుల ఎత్తు విగ్రహాలను దాదాపుగా వంద నుంచి 150 వరకు తయారుచేసి ఉంచడం జరిగిందన్నారు. బెంగళూరు వాసులు తమిళనాడు వాసులు, పుత్తూరు, కార్వేటి నగరం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం మండలాల నుంచి ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారని, మరి కొందరు అడ్వాన్సులిచ్చి బుక్ చేసుకోవడం జరుగుతుందన్నారు. పది అడుగుల నుంచి 14 అడుగుల విగ్రహాలకు దాదాపుగా 30 వేల రూపాయలు పైగా ఖర్చు అవుతుందని తెలియజేశారు. ఒక్కో విగ్రహానికి 3 వేల నుండి 4 వేల రూపాయల వరకు ఆదాయం ఉంటుందన్నారు. సెప్టెంబర్ 7వ తేదీ వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను సిద్ధం చేయ డం జరిగిందన్నారు. ఇప్పటికే పోటీపడి పది పైగా విగ్రహాలు బుక్ చేయడం జరిగిందన్నారు. తమ గ్రామానికి పేరు కోసమే తాను తయారుచేసి అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వినాయక స్వామి విగ్రహం అంటే కొల్లాగుంటకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. విగ్రహాలను తయారు చేసి అమ్మడం తనకు సంతోషంగా ఉందని తెలిపారు.

రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిపిఐ డిమాండ్ చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక జోక్యం చేసుకొని సాగునీటి రంగ నిపుణులతో చర్చించి ఆంధ్ర రాష్ట్రానికి గోదావరి నది నీటి పంపిణీ విషయంగా రాష్ట్రానికి న్యాయం చేయాలని ఉభయ రాష్ట్రాల మధ్య ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి ప్రతి సంవత్సరం పులిచింతల ప్రాజెక్టులో 30.23 టీఎంసీల నీరు నిలువ ఉండేలా నిర్ణయించి అమలు చేయాలి కృష్ణ డెల్టాకు జూన్ నెల మొదటి వారంలో నారుమల్లు పెంచుకోవడానికి నీటిని విడుదల చేసి డెల్టా లోని కాలువలకు నిరుందించే విధంగా విధి విధానాలు రూపొందించాలని. డెల్టా ప్రాంతంలోని సుమారు 70 లక్షల మంది ప్రజలకు త్రాగునీటి అవసరాలకు మార్చి నుండి జూన్ వరకు నాగార్జునసాగర్ నుండి నీటిని విడుదల చేసే ఏర్పాటు చేయాలి నాగార్జునసాగర్ , పులిచింతల ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పత్తిని వ్యవసాయ సాగునీటి అవసరాలను బట్టి అనుసంధానించాలి ప్రతి సంవత్సరం మార్చి నుండి జూన్ వరకు విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల మునిరత్నం నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు లు విన్నవించారు . అనంతరం జిల్లా సచివాలయంలో జిల్లా అధికారులకు ప్రభుత్వానికి తెలియజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికకు 72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..
పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్వేత, వెలుగు సంఘం మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు,బి.ఎన్.కండ్రిగ (మం), తిరుపతి జిల్లా.

72 శుభాకాంక్షలు

అక్షరాక్షరం అభ్యుదయం అన్న ఆయుధంతో ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషి చేస్తున్న విశాలాంధ్ర జాతీయ దిన పత్రికకు 72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ పి.వి. దివాకర్
ప్రాథమిక వైద్యాధికారి,
బి.ఎన్.కండ్రిగ (మం), తిరుపతి జిల్లా.

డి.న్.వెంకటేశ్వర్లు
సిహెచ్ఓ అధికారి,
బి.ఎన్.కండ్రిగ (మం), తిరుపతి జిల్లా.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఐరాల, రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9490952134